భగత్సింగ్ ప్రభృతుల స్వార్థ త్యాగము

భారతీయుల అధిక సంతాపము

బంధువులకైన కడసారి చూపు దక్కలేదు. అమృతసరులో లాఠీ ప్రయోగింపబడెను.

హిందూ దేశము లాభము కొరకే శాసన ప్రకారము జరిగినదని భారతశాసన సభలో [illegible] గారు నుడివిరి.

బంధువులు సందర్శింపలేదు

మార్చి ౨౩వ తేదీ సరిగా ౧౦ గంటలకు భగత్సింగ్ రాజగురు సుఖదేవుగారి సన్నిహిత బంధువులందరును చెరసాల కడకు వెళ్లిరి. భగత్సింగు గారి పితామహుడును పితామహియును వృద్ధులు తల్లిదండ్రియును తల్లియును అన్నతమ్ములును అక్కచెల్లెండ్రును దగ్గర బంధువులు మొత్తము [illegible] వచ్చియుండిరి. భగత్సింగు గారి [illegible] ౯౦ [illegible].

సుఖదేవుగారి పినతండ్రియును బంధువులును [illegible] భాగమునకున్న [illegible] వచ్చిరి

[illegible] లేకపోవుటచే రాజగురు గారి సోదరుడు [illegible] గూడ రాజాలక పోయిరి. [illegible] తల్లి మాత్రమే [illegible].

భగత్సింగు గారి తల్లిదండ్రులును తమ్ములిద్దరును సుఖదేవుగారి తల్లియును తమ్ముడును రాజగురు గారి తల్లియును మాత్రమే వారిని చూడవచ్చునుగాని [illegible] మాడ [illegible] లేదని జయిలు డిప్యూటీ సూపరింటెండెంటు తెలిపెను.

సుఖదేవుగారిని చూడవచ్చునని ప్రధాన కార్యదర్శి వ్రాసిన లేఖను సుఖదేవుగారి పినతండ్రి చింతారాంధప్పరు గారు చూపించినను [illegible] వారిని చూడ [illegible] లేదు [illegible] వారిని చూచుటకు సమ్మతించలేదు. రాజగురుగారి తల్లిగూడ నిరాకరించెను. [illegible] లోపల [illegible] జైలు వద్ద [illegible] చూడకుండనే వెడలి పోయిరి.

శవములు తల్లిదండ్రుల కొప్పగించలేదు

[illegible] శవములను [illegible] భగత్సింగుగారి తండ్రియగు కిషన్‌సింగు గారు అధికారులకు [illegible] ప్రభుత్వము వారు [illegible] సమ్మతింపలేదు.

భారత శాసన సభలో అసమ్మతి ప్రకటన

భారత శాసనసభ [illegible] పక్షపు నాయకులగు [illegible] గారు భగత్సింగు ప్రభృతులను ఉరిదీసినందున తీవ్రమైన అసమ్మతి ప్రకటించిరి. దానిపై [illegible] భారతదేశపు [illegible] కొరకే శాసన ప్రకారము చేయబడెనని [illegible]. దానిపై [illegible] పక్షపు వారు సభనుండి లేచిపోయిరి. [illegible] గారు [illegible]. వారి [illegible]

అబ్దుల్ [illegible] గారు [illegible] శోకించెననియు [illegible] లేచి [illegible] అన్యాయమని [illegible] వెలిపిరి

[illegible] గారి అభిప్రాయము

భగత్సింగు గారు [illegible] [illegible] ప్రాణములు [illegible] యుండిన [illegible] [illegible] [illegible] [illegible]

యున్నది. ఇతడు యువకులందరికి చాల ప్రీతిపాత్రుడుగా నుండెను. నిరుపమానములగు వీరిని స్వార్థత్యాగము భారతీయులకందరికిని నూతనోత్సాహము [illegible] నుండెను. గాని మనమందరము [illegible] యువకుల ప్రాణములను రక్షింపగలిగి యుండలేదు భారతమాత [illegible] [illegible] బిడ్డలను పైకము చేసి ఉరికంబముల నుండి తప్పింపగలిగి యుండలేదు. దేశమునందంతటను హర్తాలులును సంతాప సూచకములగు ఊరేగింపులును జరుగగలవు మనము కేవలము అసహాయ స్థితి [illegible] దేశమాత [illegible] దుఃఖసాగరమున మునుగగలదు [illegible] దివంగతుడైన యీ భారత పుత్రుని విషయమున దేశమాత గర్వమునుగూడ చెందుచుండగలదు. ఇటుపైని ఇంగ్లాండు దేశము సమాధానము కూర్చుటలో మాటలాడునపుడు [illegible] మనము మరచిపోకుండుటకు మధ్యన భగత్సింగు శవము అడ్డుగా నుండగలదు" అని జవహర్‌లాలుగారనిరి

సర్దార్ పటేలుగారి అభిప్రాయము

"సాక్షిని మద్రాయి కొనుపరీక్ష చేయుటకు కేవలము సాక్షియొక్క సాక్ష్యముపైనే ముద్దాయికి యొక్క శిక్ష విధింపబడునని" అని యింగ్లీషువారి [illegible] శాస్త్రము మనగూర్చి గర్వము [illegible] చెప్పుచుందురు. భగత్సింగు గారి విషయమున సేనను జరిగింపిమ్మటు చాల [illegible] సాక్ష్యముపైనే [illegible] పరీక్షయు చేయుకుండనే యుండి [illegible] విపరీత బుద్ధి కలిగి [illegible] [illegible] కలిగి [illegible] ఒకనిని శిక్షింపవచ్చును. గాని [illegible] ఉరితీయ గూడదు భగత్సింగు గారి [illegible] న్యాయస్థానము వారే ఒక న్యాయవాదిని నియమించి [illegible] చేయకుండనే భగత్సింగు ప్రాణములను తీసివేసిరి" అని సర్దార్ వల్లభాయి పటేలుగారు నుడివిరి

మద్రాసు

మార్చి నెల ౨౪వ తేదీ యుదయము మదరాసునందు వాలంటీరులు నల్లని జండాలను పట్టుకొని భగత్సింగు ప్రభృతుల నురిదీసిన వార్తను అందరికి చెప్పుచు [illegible] హర్తాలు చేయవలయునని [illegible] నగరమంతట తిరిగిరి. వివిధ ప్రదేశములలో [illegible] చేయబడెను.

కలకత్తా

౨౪వ తేది సాయంత్రము కలకత్తానగరము [illegible] సమావేశపు సభలు జరిగెను ఇందు భగత్సింగు గారి అనుచరులను ఉరిదీసినందున తీవ్రమైన [illegible] ఉపన్యాసములొసగబడెను. తీర్మానములు చేయబడెను. కొన్ని సభలలో నల్లజండాల [illegible] చేయుచుండిరి.

లాఠీ ప్రయోగము

అమృతసరమునందలి జలియన్‌వాలాబాగునందున్నటువంటి సమావేశపు సభ జరిపిన [illegible] జండాలను [illegible] పోలీసువారు లాఠీప్రయోగము చేసిరి. [illegible] దివసము [illegible] హర్తాలు జరిగినది. దుఃఖసూచకముగ [illegible]

పంజాబు [illegible]

[illegible] నెల ౨౪వ తేదీన పంజాబు [illegible]

[illegible] అక్షయ [illegible] సంస్కారము [illegible] దహనము చేయబడెనని లాహోరులలో వ్యాపించిపోయినది. ఇది యొకమాత్రము విజయుకోను [illegible] గొంపోబడెను [illegible] దహనము చేయబడెను. [illegible] కలుపబడెను.

కాలమాన నివేదిక

వాతావరణము

మార్చినెల ౨౧వ తేది నంతయును [illegible] మూసియుండెను. [illegible] మహారాష్ట్ర ప్రాంతమునందలి రాయచూరు, బీదరు జిల్లాలలో, [illegible] వర్షము కురిసినది. సగటు ౧౦ సెంట్లు

పైరులు

రబ్బీ పైరుల కోత [illegible] వచ్చినది. గుల్బర్గా రాయచూరు జిల్లాలలోని కొన్ని భాగములందు అకాల వర్షమువలన కొద్దిగ నష్టము కలిగినది. వేరుశెనగ పైరులు [illegible] నల్లగొండ జిల్లాలో పైరుల రోగములచే స్వల్ప నష్టము కలిగెను [illegible] అయియున్నది. నిజామాబాదులో కోత పూర్తి యైనది. కొన్ని స్థలములలో పునాస పైరులకై భూమిని తయారు చేయుచున్నారు

నీరు మేత

రాయచూరు, నల్లగొండ, నిజామాబాదు [illegible] జిల్లాలలో నీటి యిబ్బంది కలదు [illegible] కరీంనగరు జిల్లాలలో [illegible] మేత దొరకుట లేదు [illegible], మహబూబ్‌నగర్ [illegible]

విన్నారా?

రత్నగిరిని మార్చి నెలలోపల కాంగ్రెసువారు [illegible] పట్టుకు వెళ్లవలసిన అవసరమే లేదని గాంధీ మహాత్ముని దక్షిణాఫ్రికా [illegible].

..మనము భారతదేశమును జయించుటకు [illegible]. ఏదో గ్రహచార వశమున మనకు వచ్చిన సామ్రాజ్యము [illegible] అది పోయినచో ప్రభువు [illegible] ఏమి [illegible] చెప్పుచున్నాడు.

మీర్జాపూరు (అలహాబాదు) వద్ద [illegible] చైత్ర [illegible] ఒక గ్రామములో హిందూ మహమ్మదీయులకు [illegible] జరుగుటచే ౧౧ గురు చనిపోయిరట.

రెండవ రౌండుటేబిలు సభా సమావేశము [illegible] ప్రతినిధులను [illegible] ప్రభువు భారతదేశమునకు [illegible] బహుశః మేనెలలో సభ్యులందరు జరుగవచ్చునని [illegible].

కిరాచీలో జరుగనున్న అఖిల భారత జాతీయ మహాసభ [illegible] కాంగ్రెసు [illegible] విభేదములు కలుగ [illegible] సామాన్యముగా [illegible].

* * * *

[illegible] తెలిసికొనుట [illegible].

స్త్రీ పునర్వివాహ శాసనము

వితంతువివాహము తగునను వారును తగదను వారును కూడ శాస్త్రవచనములతోను యుక్తులతోను వాదించుచున్నారు. [illegible] పురాణ గ్రంథములు [illegible] పరిశీలించినవారము గాక [illegible] స్త్రీ పునర్వివాహ [illegible] శాస్త్రసమ్మతమని [illegible] ప్రతికూలముగా [illegible].

స్త్రీ పునర్వివాహము కలియుగమున నిషేధములలో చేరియున్నది గాన ఆచరణీయము గాదని కొందరందురు. [illegible] నిషేధింపబడియుండలేదు. ఒకవేళ నిషేధింపబడియున్నదని చెప్పుచున్నారు. కలియుగ ధర్మప్రవర్తకమైన పరాశర స్మృతి [illegible] పురాణ వచనములు [illegible] అంగీకరింపబడవు [illegible] పరాశరస్మృతి యందు:

శ్లో॥ నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ

పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే

[illegible] స్త్రీలకు [illegible] మరియొక పతి విధింపబడుచున్నాడని స్పష్టమైన విధి కనుబడుచున్నది.

బ్రహ్మపురాణము కూడ

శ్లో॥ [illegible]

[illegible] వివాహము చేసికొనుట కర్హురాలగుచున్నదని పై శ్లోకము పునర్వివాహ [illegible] నిచ్చుచున్నది.

పై శాస్త్రాధారములనుబట్టి [illegible] స్త్రీ పునర్వివాహమునకు [illegible] ధర్మ [illegible]

॥ [illegible]

[illegible]

[illegible] ధర్మ [illegible] పరిపాలనము చేయుచు [illegible] స్వీకరింపవలయునని విధించుటచేత స్త్రీ [illegible] పునర్వివాహము [illegible] స్పష్టమగుచున్నది [illegible] పురుషులు [illegible] కుటుంబ [illegible] శాస్త్రము [illegible] పరిత్యజించునుగదా!

ఇట్లు

సత్యసమాజ [illegible]

కోటపల్లి (ధారూరు తాలూకా)

శ్రీ వేంకటేశ్వర దేవాలయము

(కొడంగల్)

ఉగాదిభిక్ష

చైత్ర శు॥ ౧ శుక్రవారమునాటికి [illegible] దేవాలయము [illegible] చేయుటకు ప్రయత్నము [illegible] బాలరాము పంతులు [illegible] పూజారి [illegible] దక్షిణగా [illegible] వివరములు:

[illegible] మిర్యాల [illegible] గారు
౧౦-౦-౦ [illegible] గారు
+౫-౦-౦ [illegible] సీతారామయ్యగారు
[illegible] ఆకుకొండ లక్ష్మయ్యగారు
[illegible] గారు
[illegible] గారు
౩-౦-౦ [illegible] వెంకయ్యగారు
+[illegible] దేవిశెట్టి [illegible] గారు
[illegible] శంకరయ్యగారు
[illegible] రంగయ్యగారు
+[illegible] సీతారామయ్యగారు
+[illegible] కోటిశెట్టి [illegible] గారు
[illegible] లింగమయ్యగారు
[illegible]
[illegible] ఈశ్వరయ్యగారు
[illegible] గారు
[illegible] శివయ్య నాయుడుగారు
[illegible]
[illegible] వెంకయ్యగారు
[illegible] గారు
+[illegible] గారు
[illegible] ప్రసాదుగారు
[illegible] రామయ్యగారు
+[illegible] అంతమ్మగారు [illegible] చేయుచు [illegible] దానముగా ఇచ్చిరి.
+[illegible] ఒక మహారాష్ట్ర సోదరుడు
[illegible] బాలయ్యగారు
[illegible] లింగయ్యగారు
[illegible] మల్లయ్యగారు
[illegible] గారు
[illegible] గారు
[illegible] గారు
+[illegible] పన్నాలాల్ [illegible] గారు
+[illegible] గారు
[illegible] రాజయ్యగారు
[illegible]
[illegible] రాజయ్యగారు
[illegible] గారు
+[illegible] గారు
[illegible]

వీరందరికిని [illegible] కృతజ్ఞతా వందనములు సమర్పించుచున్నాము.

+ ఈ గుర్తుగల [illegible].

ఇట్లు. [illegible]

[illegible] పూజారి

ప్రతాపరుద్రుని యశోగానము

(బ్ర. శ్రీ. వేదాంతాచార్యులుగారు)

సీ॥ పుడమిపై నడుగిడి నడుమ నేర్చిన నాఁడె
ధర్మంబు నాల్గు పాదముల నడచె,
గంటము పట్టిన కాలమందే వ్రాసి
తెలుగు దిక్కుల విజయాక్షరములు
నియమంబుతో మౌంజిని ధరించి నప్పుడే
కవులఁ గావంగఁ గంకణముఁ గట్టె
తత్ఫల ధన్యులు మమ్మడంబియు మహాదేవ
రాజుని నవి పెంచి రంజిలుటకు,
సూర్యకులజ! యోగీంద్రయు సూర్యగణిత
పంచాంగ చైత్ర శుద్ధంపు టుత్సవముగ
పంచమీ దినము నీవు పట్టభద్ర మౌట
నా దినము చిరస్మరణీయ మాంధ్రులకును.

ఉ॥ నీలపురాల మేడలతో
నిర్జర లోక వధూ లలామలన్
గేలి యొనర్చు వేశ్యలతో
కేశవ ముఖ్య మనోహరంపు దే
వాలయ రాజితోఁ గువల
యాధిక సౌఖ్యము నిచ్చుచుండు, నీ
యేలుబడి న్నలంగుటది
యెంతటి భాగ్యము యోరుగంటికిన్!

ఉ॥ అన్నయ్య మంత్రిశేఖర మ
హా మహుడున్ శివదేవ మంత్రియున్
గన్నయ యున్నదుండగు యు
గంధరుడున్ సమకూడి చూడ వం
పన్నము రాజ్యమయ్యె బరి
పంథుల దోలిరి క్రిందిరాజులే
యెన్నగ నేటికిఁ భవద
హీన పరాక్రమ వైభవోన్నతుల్!

మ॥ సరసింహాలంకృతిన్, విద్యానాథ కవియు
న్మారన్న రుద్రుండు భా
స్కరుడు న్నైత్రికుడయ్యు లొమ్మ గోకరున్
శాక్యుడు మల్లన్న వ
ల్యాది సంగీత కళానిధుల్లలిగి సం
పూర్ణ ప్రభావంబునన్
వఱలున్నీ సభ నీవె శిష్ట కవిప్రో
ద్ధర్తలిం కేటికిన్

సీ॥ కంపిలరాజ్యంబు గడియలోన జయించి
పాతినాడవు జయ ధ్వజముఁగడిమి
ద్రవిడ దేశము మీద దండెత్తి శ్రీరంగ
జంబుకేశు నడుమ జాలినావు
అటు కళింగము బాహుబలదర్పమున బట్టి
గండికోటను గొట్ట గలిగినావు
యవనమ్లేచ్ఛదళీశుని బవరాన నిర్జించి
ప్రక్కలోబారిశి బల్లెమయితి
గీ॥ మనసులో నీదు నామంబు స్మరణసేయు
వారకుండునె యున్నత ప్రతాపశాలి
యాంధ్ర రత్నాకరంబుల యందు నవర
త్నదీ యోరుగంటి ప్రతాపరుద్రదేవ

శ్రీ ప్రతాపరుద్ర ప్రశంస

(మారేమండ రామారావుగారు ఎం. ఏ.)

కాంచీపురాధీశు నంచిత సోపాన
గడిలో నాంధ్ర పతాక గరిమమీర
శ్రీరంగ మండలి శ్రేయ ప్రబంధముల్
శ్రీమదాంధ్రమునందె చెలువుమీర
దాలతబాహుర దర్పమొప్పగ, నాంధ్ర
దేశము నుండె నవాసి ధైర్యమహిమ
ముఖలింగ సామ్రాజ్య మొక్క దనాంధ్రుల
కేంద్రమ దెట్టి రాశేందు [illegible]
ఇట్టి వీర ప్రతాపాన కేది సాటి
నీదు విద్యా విభూతికి నివె సాటి
యవన సంహార విలయ కాలాగ్ని రుద్ర!
వినుతగుణభద్ర! కాకతి వీరరుద్ర!

గీర్వాణ వాణి కీర్తి పాసములందు
క్రీడించి మమతతో గేలినావు
ఆంధ్ర భాషా యోష స్వగమహిషి జేసి
యాశ్లేష సుఖమంది యలరినావు
కర్ణాట కామినీ కమనీయ గతుల శా
సించియు మదమున మించినావు
దళితాక్షయంబగు దమిళ భాషను జేర్చి
దైన్యమార్చిన పుణ్య ఘనుడవీవు
ఆంధ్ర సామ్రాజ్య లక్ష్మికి నందనమౌతి
వాంధ్రజాతీయ బీజము లలదినావు
యవన సంహార విలయ కాలాగ్ని రుద్ర!
వినుతగుణభద్ర! కాకతి వీరరుద్ర!

శ్రీ వీరరుద్రుని శీల ప్రతాపముల్
కీర్తించి గానంబు సేయవలదె
కాకతీయాంధ్రుల కాలపు రాజ్యము
ఘన సుఖాస్వాదన గాంచవలదె
ఓరుగల్లు పురాన నుండియుండిన కథ
నాకర్ణనముగ బయల్పరుపవలదె
ఆంధ్రసామ్రాజ్య నిర్మాణకీర్తిగాంచి
యాంధ్రరాష్ట్రపు దైన్య మార్పవలదె
మహిత గుణసాంద్రమగు మనమాతృదేశ
భాగ్యభోగ్య ప్రదంబగు పాదపీఠి
స్వీయమానస కాసార తోయజాలి
భక్తి దివ్యార్చనల్ సేయు భావగరిమ
మేలుకొను మోయి! యాంధ్రుడ! మేలుకొనుము!

తరువాత శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు మాటాడుచు, ప్రతాపరుద్రుని కాలములోని సాంఘిక జీవితమును వర్ణించిరి. దేశభక్త భగత్సింగు ఉరిదీయబడుటచే నాటి కార్యక్రమములోని [illegible] ప్రహసనము, సంగీతము, ఆను విషయములు వదలివేయవలసి వచ్చినదని మా. రామచంద్ర రావుగారు తెలిపిరి.

తరువాత శ్రీయుత మారేమండ రామారావుగారు తాము రచించిన పద్యములను జదివి చెవులపండువు నొనర్చిరి.

అధ్యక్షులవారి సభను ముగించుచు ఆంధ్రోద్యమ [illegible] విజ్ఞాపన చేసెను. సుమారు ౫౦ లు [illegible] వాగ్దానములను [illegible] తెలిపినది.

ఆంధ్రయువకుల పక్షమున శ్రీయుత కృష్ణశర్మగారు అందరకు వందనము అర్పించిరి.

శ్రీ [illegible] రామస్వామి నాయుడుగారి [illegible] "ఆంధ్ర మంగళము" ను పాడిరి. అంతటితో సభ సమాప్తమయ్యెను.

శ్రీ ప్రతాపరుద్ర మహోత్సవము

ఆంధ్ర యువకులచే జయప్రదముగ జరుపబడెను.

కాకతీయ సామ్రాజ్యము నంతముగ నేలి తెలుగు [illegible] రణరంగమున [illegible] పోరి ప్రాణములర్పించిన వీరాగ్రేసరుడగు ప్రతాపరుద్ర చక్రవర్తి యొక్క [illegible] ఆంధ్ర [illegible] యుత్సవము జరుపబడెను. [illegible] అధిక సంఖ్యాకులు [illegible] ప్రముఖులలో గాదెపల్లి సూర్యనారాయణశాస్త్రి, [illegible] రామకృష్ణశాస్త్రి, కొండా వెంకటరంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, మందుముల రామచంద్రరావు, మాడపాటి హనుమంతరావు గారలు ముఖ్యులు.

ఈ యుత్సవమునకు శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగారు అధ్యక్షులుగా నుండి కార్యక్రమమును నడపిరి.

ప్రథమమున మాడపాటి [illegible] ప్రార్థనగా "వందేమాతరం" గీతమును గానము చేసిరి. అధ్యక్ష [illegible] ఉపన్యాసములు ప్రారంభించిరి.

అధ్యక్షులగు హనుమంతరావుగారు చాల [illegible] కాకతీయ సామ్రాజ్యమును గురించియు ప్రతాపరుద్రుని గురించియు [illegible] [illegible] ఆ కాలమునందే [illegible] ఇట్టి [illegible] దపరచిరి.

వేదాంతాచార్యగారు ప్రతాపరుద్రుని [illegible] రచించిన పద్యములను [illegible] చదివిరి.

[illegible] శ్రీ మారేమండ రామారావు పంతులు, ఎం. ఏ. గారు [illegible] చించిరి.

శ్రీ రామారావుగారి [illegible] [illegible] సభాసదుల [illegible]

[illegible] ప్రతాపరుద్రుని [illegible] [illegible] కాకతీయుల [illegible] కాకతీయ సామ్రాజ్యము [illegible] ప్రతాపరుద్ర [illegible]

[illegible] రామారావుగారు [illegible] కాకతీయ [illegible] మహాదేవ రాజు, గణపతిదేవుడు [illegible] ఆ [illegible] సామ్రాజ్యమును [illegible] గణపతిదేవుని [illegible]

[illegible] గణపతి [illegible] ప్రతాపరుద్రుని [illegible] పరిపాలన [illegible] [illegible] శేఖర [illegible] విషయమును వెల్లడించిరి.

ప్రతాపరుద్రుని రాజ్య ప్రారంభ కాలమును చర్చించి, అప్పటి సమకాలిక రాజ్యములను వివరించిరి. ప్రతాపరుద్రుని వీర విహారమును రాజ్య పరిపాలనా క్రమమును, రాజనీతి చతురతను, భాషా పోషకత్వమును విశదపరచిరి. ఈ భాగము మిగుల రంజకమై యున్నది. [illegible] పరిశోధక సంఘము [illegible] ప్రకటించు [illegible] ప్రతాపరుద్రుని చరిత్ర [illegible] ఈ విషయమును సమగ్రముగ [illegible] ప్రతాపరుద్రుని కాలములోని [illegible] కాకతీయ సామ్రాజ్యము విచ్ఛిన్నమైన కారణములను విశదపరచి, [illegible] విజయనగర సామ్రాజ్యమును స్థాపించిన విధమును [illegible] శ్రీ రామారావుగారు తమ ఉపన్యాసమును ముగించిరి.

గోలకొండపత్రిక
ప్రజోత్పత్తి నామ సంవత్సర చైత్ర శు॥ ౯
శనివారము

విషాదసంగము

ఈ నెల ౨౩వ తేదిన ఉరితీయబడిన భగతుసింగు, రాజగురు, సుఖదేవు గారలపై లాహోరు పోలీసు సూపరింటెండెంటగు సాండర్సుగారిని హత్య గావించిరనియు, భారతశాసనసభాభవనమునందు బాంబుల నుపయోగించిరనియు, నేరము లారోపింపబడెను. ప్రత్యేక న్యాయస్థానము విచారణ గావించి ఉరిశిక్ష విధింపబడెను. వీరు ముగ్గురేగాక మరికొందరు కూడ సహాయులుగ నుండినట్లు విచారణవలన విదితమయ్యెను. వారు భగత్సింగు ప్రభృతుల సహచరులగుటచే వారిలో కొందరికి ద్వీపాంతరవాసశిక్షయును, మరికొందరికి యావజ్జీవశిక్షయును ఇంకను కొందరికి కొన్ని సంవత్సరముల కఠినశిక్షయును, విధింపబడెను. భగత్సింగు ప్రభృతులు ప్రివికౌన్సిలులో అప్పీలు గావించిరి. కాని అచట నది అంగీకరింపబడక మరణదండనయే స్థిరపరుపబడెను. ప్రజలంతయును వీరిని ఉరిదీయరాదని దేశమందంతట సభలు జరిపిరి. కొందరు ఉరిశిక్షను యావజ్జీవశిక్షగ మార్చుటకై విజ్ఞప్తుల నంపిరి. మరికొందరు ఇంకను కొంతకాలము వాయిదా వేయవలయునని కోరిరి. కాని భారతీయుల మొఱ అరణ్యరోదనమయ్యెను. గాంధీమహాత్ముడు ప్రభుత్వము వారు మరియొకసారి తమ పశుబలమును ప్రదర్శించిరని నుడివిరి.

ప్రజాభిప్రాయమును లెక్కించకుండుటకు కారణమేమి? ఇందుకు భగత్సింగు ప్రభృతులొనర్చిన నేరమే కారణమని భారతదేశపు ప్రభుత్వము వారు చెప్పుచున్నారు. వీరు గావించిన నేరములలో ఒకటి ప్రభుత్వ ఉద్యోగిని హత్యగావించుట. రెండవది శాసనసభాభవనమున బాంబువేయుట. ఈ రెండు గర్హ్యమగు నేరములే. తాము స్వార్థముకొరకిట్లు చేయుటకు పూనికొని యుండలేదని భారతదేశమును దాస్యశృంఖలములనుండి వదలించుట తమ యాదర్శమై యుండెననియు, వీరు చెప్పియుండిరి. కాని గాంధీమహాత్ముడు సూచించినట్లు వీరి దేశసేవ అహింసపై నాధారపడి యుండలేదు. అందువలననే తమ అమూల్య ప్రాణములను గోలుపోవలసివచ్చెను.

భగత్సింగు ప్రభృతులవలంబించిన పద్ధతి ప్రపంచమునకు నూతనమైనది కాదు. అమెరికా ఐర్లండు మున్నగు దేశములు హింసా పద్ధతుల చేతనే స్వాతంత్ర్యము పొందెను. అయినను ఇట్టి హింసామార్గము ఆచరణ యోగ్యము కాదని మహాత్ముడు భారతీయులకు అహింసా సిద్ధాంతమును బోధించెను. మొదట అకాలీలు ఈ మార్గము నవలంబించి జయము నొందిరి. పిమ్మట అనేకసార్లు వివిధ సందర్భములయందు విజయము చేకూరెను. ఇంతియగాక ఇప్పుడిప్పుడే విరమింపబడిన సత్యాగ్రహోద్యమ విజయమునకు ఈ అహింసా నిరతియే కారణము గదా! దీని ఫలితమును గాంచియే ఇతర ఖండములవారు ఈ మార్గము శ్రేయోదాయకమని తలంచి ఆచరణయందుంచుటకై సంసిద్ధులై యున్నారు.

భావి రాజ్యాంగవిధానము నిర్ణయింపబడు నీ కాలమున, గాంధి ఇర్విను ఒడంబడిక జరిగిన నీ సమయమున, భగత్సింగు ప్రభృతులు ఉరిదీయబడుటచే క్లిష్ట పరిస్థితులేర్పడినవి. రాజీనామాకసమ్మతి గనపరచుచున్నట్టి యువజనులు భగత్సింగు ప్రభృతుల మరణదండనచే ఉద్రేకులగుచున్నారు. కాంగ్రెసు పక్షములో భేదాభిప్రాయములు కలుగునేమోయని కొందరు తలంచుచున్నారు. అయినను మహాత్ముని అహింసామార్గమునకే యెల్లప్పుడు జయము కలుగుననియు, గాంధీగారి నాయకత్వముననే భారతదేశము స్వాతంత్ర్యము పొందుననియు, పలువురభిప్రాయపడుచున్నారు. ఈ సందర్భమున సేనగుప్తగారు నుడివిన వాక్యములు భారతీయులందఱును గమనింపదగినవియై యున్నవి.—

"కాంగ్రెసు మహాసభలో నిప్పుడు సంప్రాప్తమగు నేకీభావము కలిగియుండుటచే దీనిని భంగపరచి మాలో మాకు విరోధములను కలిగించుటకు శత్రువులు బుద్ధిపూర్వకముగానే యీ సమయమును గడపుచున్నారు. [illegible] శాంతి పాఠగురుడగు అద్వితీయుడగు గాంధీగారి నాయకత్వమును తొలగించుటకు శత్రువులు చేసిన ప్రయత్నము కొనసాగకుండుగాక!"

భారతీయులకిది పరీక్షాసమయము. ఇంతవరకు అహింసామార్గమును వీడక స్వాతంత్ర్య సమరము సాగించుచున్నట్లు ముందుకూడ కొనసాగింపవలయును. రోషపూరితులై పెడమార్గమును త్రొక్కరాదు. ప్రపంచమంతయు కరాచీ కాంగ్రెసు నిర్ణయమునకై యెదురుచూచుచున్నది. కనుక రేపు ప్రారంభము కానున్న ఈ జాతీయసభ హిందూస్థానమునందావరించియున్న కారు మబ్బులను పటాపంచలు చేసి దేశీయుల పవిత్ర మార్గోన్ముఖుల జేయుగాక!

ప్రతాపరుద్ర జన్మదినోత్సవము

శా. శ. ౧౧౭౬ ఆను ఆనందనామ సంవత్సర చైత్ర శు॥ ౯ రోజున (౨౫ ౧౨౫౪) కాకతీయ సామ్రాజ్యము నేలిన ప్రతిభాశాలియగు ప్రతాపరుద్ర సార్వభౌముడు జన్మించిన దినమని స్థానిక చరిత్రవలనను ప్రతాపరుద్ర చరిత్ర వలనను తెలియుచున్నది. ఇట్టి మహాపురుషుని జన్మదినోత్సవము జరిపి ఆ మహనీయుని యశోగానము గావించుట ఆంధ్రుల శ్రేయోభివృద్ధి కవసరమని గత బుధవారమునాడు [illegible] బహిరంగసభ శ్రీ [illegible] గ్రంథాలయ భవనమునందు ఆంధ్రయువకులు సమావేశపరచిరి. ఇట్టి కార్యముచేత ఆంధ్రయువకులు ఇతరులకు మార్గదర్శకులగుటయేగాక ఆంధ్రుల జీవితములకు ధన్యము గావించిరి.

ఈ సభకు ముఖ్యోపన్యాసకులుగ నుండిన మారేమండ రామారావు పంతులు ఎం. ఏ. గారే యీ యుత్సవమునకు కారకులని చెప్పవచ్చును. ఏలయన ఆంధ్రయువకులీ వీరుని యుత్సవము సలుపవలయునని చాల కాలమునుండి తలంచుచున్నను, ఏ తేదిన జరుపవలయునో సందేహించుచుండిరి. కాని శ్రీ రామారావుగారు చైత్ర శు॥ ౯ రోజున ప్రతాపరుద్రుని జన్మదినమని నిర్ధారణపరచి ఆ మహనీయుని యశోగానము గావించుటకు ఆంధ్రులకు మార్గము చూపిరి.

జాతియోన్నతికి వీరపూజ ముఖ్యాతిముఖ్యము. వీరుల స్మరణయే జాతిని తేజోవంతముగను, శక్తివంతముగను నొనర్చును. దేశాభిమానమునకును, జాతీయాభిమానమునకును, వీరపూజయే మూలకందము. కనుక ఇట్టిసభలు ప్రతివత్సరము జరుగుచుండవలయును. ఇపుడు జరిగిన యుత్సవమునకు తగినంత వ్యవధిలేకుండుట చేతను, కొన్ని అనివార్య కారణములు సంభవించుటచేతను, వైభవముగ జరుపుటకు వీలులేకపోయెను. అయినను ముందు సంవత్సరమీ యుత్సవము ఆంధ్రవీరుని ప్రతిభకు తగిన వైభవముతో ఆంధ్రయువకులు జరిపెదరని ఆశించెదము.

ఈ సందర్భమున నొక్కమాట చెప్పనిది యుండజాలము. ఏ మహావీరుడు కాకతీయ సామ్రాజ్యము నఖండముగ నేలెనో, ఏ వీరుడు రణరంగమున పోరి రాజ్యమును, ప్రాణములను నర్పించెనో, ఏ ఆంధ్ర చక్రవర్తి నామము సర్వదా స్మరింపవలసియున్నదో, అట్టి శ్రీ ప్రతాపరుద్ర చక్రవర్తిని ఓరుగల్లు నివాసులు మరచిపోయిరి. కాననే ఆ ప్రదేశమునందు మాంద్యము తాండవమాడుచున్నది. ముందైనను ఈ వీరుని స్మరించిన నీ మాంద్యము తొలగగలదు. కనుక రాబోవు సంవత్సరము ఓరుగల్లు నివాసులు ఈ యుత్సవము మహావైభవముతో జరిపి తమ ధర్మమును నిర్వహించెదరుగాక!



సికిందరాబాదు

తిరుమలగిరి బజారు ప్రథమ సత్యాగ్రహము

శ్రీ [illegible] నారాయణగారు శుద్ధ ఖద్దరు వస్త్రములనే ధరించవలయునని [illegible] (సికింద్రాబాదు) [illegible] ఖద్దరు వస్త్రములనే ధరించెదనని [illegible] చేయుటకు [illegible] దీక్షతో సత్యాగ్రహ మవలంబించెదనని [illegible] సైనిక [illegible] సత్యాగ్రహము [illegible] (శ్రీ [illegible] నారాయణ గారు) [illegible] మహాత్మ గాంధీగారు [illegible] సత్యాగ్రహము విరమింపబడెను.

భగత్సింగు ప్రభృతుల అంత్యలేఖ

యుద్ధము మాత్రము యెడతెగక జరుగవలసినదె

"మా యీ స్వల్ప త్యాగము త్యాగహారములో నొక్క కుసుమము. ఆహారమునకు జతీనుదాసుయొక్క అప్రతిమాన త్యాగమును, సోదర భగవతి చరణుని ఉదార విషాదాంత త్యాగమును, గొప్పతనమొసగి దెచ్చినవి"

"మమ్ము ఉరిదీయుటకన్న కాల్చిచంపవలెనని మేము కోరుచున్నాము" అని యీ స్వార్థత్యాగులు పంజాబు గవర్నరుగారికి వ్రాసిరి.

లాహోరు కుట్రకేసులో మరణదండన విధింపబడిన భగత్ సింగు రాజగురు, సుఖదేవుగార్లు యీ లేఖ పంజాబు గవర్నరునకు లాహోరు సెంట్రలు జైలు సూపర్నెంటు ద్వారా పంపబడెను

గౌరవపురస్సరముగా మీ సముఖమునకు వ్రాయునది యేమనగా:— హిందూదేశములోని ప్రభుత్వమునకు అధికారియగు నట్టి రాజప్రతినిధి గావించిన లాహోరు కుట్రకేసు ఆర్డినెన్సుక్రింద యేర్పరుపబడిన లాహోరు కుట్రకేసు ట్రిబ్యునల్ అను బ్రిటిషుకోర్టుచే 1930 వ సం॥ అక్టోబరు 8 వ తేదీన మేము మరణశిక్ష విధింపబడినారము. మోపబడిన మొదటినేరము మేము ఇంగ్లాండు రాజు ఐదవ జార్జి నెదిర్చి యుద్ధమొనర్చినామని

కోర్టువారి యీ నిర్ణయమునకు సారాంశము రెండు.

ఒకటి— బ్రిటిషు దేశమునకు భారతదేశమునకు మధ్య యుద్ధము జరుగుచున్నదని,

రెండవది— మేము యుద్ధములో పాల్గొనినామని అందుచేత యుద్ధఖైదీలమని

ఈ రెండవస్థానమిచ్చి మమ్ము భూషించుటయేయగుననుకొనుచుంటిమి. అందువలన వేరుగా స్థాపన సంగ్రహించుటయేగాక గౌరవమందినట్లు గర్వపడుట గూడ పొసగును.

మొదటిదానిగూర్చి యించుక వివరణ మావశ్యకము. శబ్దార్థము పరిశీలించినచో యుద్ధమేమియు జరుగుచున్నట్లు పొడకట్టుట లేదు "యుద్ధమొనర్చుట" యనగా కోర్టువారేమి అర్థము చెప్పెదరో మాకెరుకలేదు. కాని ఆస్థానవ్యాఖ్యానమంగీకరించి స్వాతంత్ర్యము వహించి మరిమానివేదన గాని మాయుద్ధము బాగుగా బోధపడుటకు వివరణ మగు భారతజనసామాన్యమున ప్రకృతిజన్యసంపత్తి పీడితమగుచుండి స్వార్థపరులు పీడనసేసి వర్ధిల్లుటయే యెన్నటికి సాగుచుండునో అన్నాళ్లు యుద్ధదశ ఉండకతీరదని మేము ఘంటాపథముగా చెప్పుచున్నాము. ఆపీడనకారులు బ్రిటిషు సాహుకారులు కావచ్చును బ్రిటిషు భారతమిశ్రమమైన సాహుకారులు కావచ్చును కేవలము భారతీయ సాహుకారులే కావచ్చును. వారు తమ స్వార్థపరత్వపీడన కార్యమును మిశ్రమ నిరంకుశ పరిపాలనా యంత్రమువలననేని కేవలము భారతీయ నిరంకుశ పరిపాలనాయంత్రమువలననేని సాగింపుచుండవచ్చును ఇందు గలుగు భేదమేమియు లేదు. మీ ప్రభుత్వము హైందవ సంఘములోని పై తరగతులవారికి బహుమానముల నొసగి కొన్ని శాంతిమార్గముల వారలతో సంధియొనర్చి మా బలము లణంచి యవచ్చును మరియొకసారి, భారతోద్యమమందు అగ్రస్థానము వహించు విప్లవోద్యమము సతరమధ్యమాన జనులు విడజడవచ్చును భాగ్యమ్మతులు, మిత్రమృతులు, గృహామృతులునైన యీ యుద్ధారమపీఠా విగ్రహములను రాజకీయవాదులందరును సంధిమాటలతో మోసపోదురుగాక, ఉద్యమము మొనయం దు నిర్జీవదశ రని ప్రస్తుతింపబడినను తమ ప్రాణేశ్వరులను సోదరులను ప్రియమిత్రులను ప్రియబంధువులను చివరకు ఆత్మీయులను స్వాతంత్ర్య వనజమున సందర్పణము చేసినయా నారీమణులు యెదలోడకుందురుగాక, మీప్రభుత్వము వారికి సరియగుననిలభింపజేసి ప్రకటించిన యీ త్యాగశీలుల దిక్కులేని భారతీయదరుగాకి వినలేమి వారి నిర్మలమూర్తులను అసత్యాపవాదము లచే కళంకపరచుచుండి హైన్యమువకు మీ ప్రభుత్వమొంకగట్టిన నేమి వారిని వారి పక్షముననూ నిలిచినవారిని మేము యుద్ధము సాగవలసినదే. సాగగలదు అని కేశ్వరాదులు స్మరించుచు ఇప్పుడు బహిరంగము మరియొకప్పుడు రహస్యము ఇప్పుడు కేవలము ఆందోళన ఇంకొకప్పుడు ప్రాణముల పోవునుగూర్చ సమరము కాని అయుద్ధము శాంతముగా జరుగవలెనా లేక రక్తపాతములతోకూడి జరుగవలెనా నిర్ణయించుకొనుట మీచేతిలో యున్నది మీకిష్టమైనదో దానిని కోరుకొనుడు కాని యుద్ధముమాత్రము యెడతెగక జరుగవలసినదే. శ్రీమంతుల పురోహితుల దుండగీడుల అర్థముకొని ధర్మోపదేశములను త్యజ్యము కావలసినదే. సోషలిస్టు రిపబ్లిక్ స్థాపితమగునంతవరకును దేశములోని మానవజాతియు సార్వజనీనమై, ఒకరిపై నొకరు పెత్తనము చేయుట మాయునంతవరకును మానవకోటికి ధర్మశాంతి సంపూర్ణముగా లభించిన యుగము ప్రాప్తించునంతవరకును యీ యుద్ధము మరింత శక్తితో మరింత ధైర్యసాహసములతో అచంచల దృఢస్థైర్యముతో జరుగగలదు. కడపటిసమరము జరిగి కడపటి సమరము జరిగి కడపటి ఒడంబడిక కుదురు భావి సమయము దగ్గరలోనే యున్నది, సామ్రాజ్యవాదులయు ధనాఢ్యవాదులయు నిరంకుశ నిడవమునకు ఆయువు మూడినది ఇట్టి యీ యుద్ధముతో చేరియుండుటకు మేము గర్వపడుచున్నాము

ఈ యుద్ధము మాతో ప్రారంభము కాలేదు. మాతోన సమాప్తి కాబోదు, చారిత్రిక హేతువులకు ప్రస్తుత పరిస్థితులకు యిది సహజ పరిణామము. యీ స్వల్పత్యాగము త్యాగహారములో నొక్క కుసుమము. ఆహారమునకు మా జతీందాసుయొక్క అప్రతిమాన త్యాగమును సోదరుడు భగవతి చరణుని ఉదార విషాదాంత త్యాగమును ప్రకాశవన్నె తెచ్చినవి

మరి, మా విధివిపాకముంగూర్చి ఒక్క విన్నపము మీరు మమ్ములను చంపింప నిశ్చయించినప్పుడు అట్లే చేయగలరు. సందేహము లేదు మీ చేతిలో అధికారము కలదు. ప్రపంచమున సర్వమునను అధికారమే సమర్థనము, "శక్తియే సత్యము" అను లోకోక్తి మీ ప్రవర్తన నియమము మా విచారణయంతయు దీనికి తార్కాణము మీరు మాపై కనికరము చెదరని మేము తలచుటలేదు కరుణింపుమని మిమ్ము వేడుటలేదు మేము చెప్పదలచుకొన్నది మీ కోర్టువారే మేము యుద్ధము సాగించితిమని నిర్ణయించినారు గాన, మేము యుద్ధఖైదీలము కావున మమ్మట్టిరీతినే గౌరవించవలయునుగాక మమ్ము ఉరిదీయుటకన్న, కాల్చి చంపవలెనని మేము కోరుచున్నాము, మీ కోర్టు చెప్పినది మీరు నమ్ముచున్నారనుటను మీ రీతిని ఋజువు పరచవలెను కార్యములో మాపవలెను

మమ్ము ఆంగత మొందించుటకొక సైన్యపుదళమును పంపుటకుం సైనిక శాఖవారికి మీ రాజ్ఞాపింతురుగాక యని మేము మిక్కిలి వేడుచున్నాము

ఆట్లేని కృతార్థులము కృతజ్ఞులము   (ఆంధ్ర)

ఎస్, అయ్యంగారి యిల్లు సోదా

సికింద్రాబాదు జిల్లా మెజిస్ట్రేటు గారి అనుమతిపై సేలం జిల్లా సూపరింటెండెంటులగు ఆర్. డౌనీజా నెగారు సర్కిల్ ఇన్స్పెక్టరులగు మహమ్మదు సాహెబుల్లా ఖాను సబ్ ఇన్స్పెక్టరులగు కన్నన్ గార్లతో ఎ. ఎస్. అయ్యంగారు ఇల్లును గురువారము నాడు, "ఇండిపెండెంటు" పత్రికా ప్రతులు నిలవయున్నవని సోదా చేసిరి. ఈ పత్రిక సంపాదకులగు అయ్యంగారి సంపాదకత్వమున వెలువడుచున్నది. పోలీసువారికి అనుమానాస్పదమైన దేమియు దొరకలేదని తెలియుచున్నది

కాంగ్రెసు వర్కింగు కమిటి సమావేశము

ముఖ్య విషయములగూర్చి చర్చ

కరాచీయందు మార్చి ౨౫న మధ్యాహ్నము గాంధిమహాత్ముని బసలో భారత కాంగ్రెసు కార్యసంఘసభ జరిగినది. సంఘ సభ్యులు గర సునుగూడ వచ్చియుండిరి. నాలుగు గంటలసేపు వివిధ విషయములగూర్చి వారు చర్చించిరి

రౌండుటేబిలు సభలో కాంగ్రెసువారు పాల్గొనుటను గూర్చియును రక్షణలను గూర్చియును చర్చ జరిగినది. ఈ విషయమున బెను కాంగ్రెసు ప్రభువుగార్లు యిటీవల తెలిపిన విషయములను గూర్చి గూడ వారాలోచించిరి డిల్లీలో ఇటీవల గాంధిమహాత్మునకును సంస్థానాధిపతులకును జరిగిన సంభాషణలను బట్టి సంస్థానములు ప్రజల హక్కులను గూర్చి గూడ వారాలోచించిరి. కాంగ్రెసువారు సంస్థానముల ప్రజల హక్కులకొరకు పనిచేయుట కిదివరకే వాగ్దానము చేసియున్నారు గాన ఆ వాగ్దానమును చెల్లించుట తమ కర్తవ్యమని నిర్ణయింపబడెను

భగత్సింగుగారికి సంబంధించిన తీర్మానము

పిమ్మట ఇతర విషయములనుగూర్చి కార్యసంఘమువారు చర్చించిరి భగత్సింగుగారికి సంబంధించిన తీర్మానము కాంగ్రెసునందు ప్రథమమున చర్చకు తేబడును ఈ తీర్మానమును గాంధి మహాత్ముడే ఉపపాదించునట్లు తోచుచున్నది. కాంగ్రెసు నతనుగు దౌర్జన్య రాహిత్య సిద్ధాంతములను భంగము కానివిధమున ఈ తీర్మానముండును దేశములో శాంతి పరిస్థితులను స్థాపించుటకై ప్రభుత్వమువారు కాంగ్రెసువారును పనిచేయుచున్న ఈ సమయమున భగత్సింగు ప్రభృతులను ఉరితీయించుటకు విచారము ప్రకటింపబడును భగత్సింగుగారి పద్ధతులను కాంగ్రెసువారు ఆమోదించుట లేదని ఆ తీర్మానమందు స్పష్టపరుపబడును. ఈ తీర్మానము ఆమోదింపబడిన పిమ్మట ఇతర విషయములను గురించి చర్చ సలుపుటకు అనుకూలమగు వాతావరణ మేర్పడునని నాయకులు నమ్ముచున్నారు

గాంధి ఇర్విను ఒడంబడిక

కాంగ్రెసువారి ఆమోదమునకై గాంధి ఇర్విను ఒడంబడిక చర్చకు తేబడును. విషయ నిర్ణయసంఘమున ఈ ఒడంబడికను తీవ్రముగ ఆక్షేపించుపక్షమొందునట్లు తోచుటలేదు. కాని కాంగ్రెసు మహాసభయందు యెట్టివాక్కులవారు తీవ్రముగ ప్రతిఘటించెదరు. అయినను అధికసంఖ్యాకులు మహాత్ముని పక్షమున నుండెదరని అందరు అభిప్రాయపడుచున్నారు

లాహోరునందు ఆమోదింపబడిన స్వాతంత్ర్యాదర్శ తీర్మానము మరల చర్చకు తేబడును. స్వాతంత్ర్యసారమన నేమియో వివరింపబడును. అందువలన రౌండుటేబిలుసభ ఫలితములు ఈ వివరణకు అనుకూలముగ నుండిన నే కాంగ్రెసువారు అంగీకరింపవచ్చును. కట్టుదిట్టములు భారతదేశమునకు లాభకరమైనవిగ నుండవలయునని స్పష్టపరుపబడును. ఈ విధముగ మరియొక తీర్మానము చర్చకు తేబడును

కాన్పూరు హిందూ ముస్లిం తగవు

౧౫౦ మంది దుండగీండ్రు చనిపోయిరి

కాన్పూరు పట్టణమున హిందూమహమ్మదుల సాంఘిక కలహము మార్చినెల ౨౪ తేదినుండి ప్రారంభమయ్యెను దేవాలయములమీదను మసీదులమీదను హిందువులను, ముస్లిములను, ఒకరికొకరు హత్యలు గావించుకొనిరి ఇంతటి భయంకరమైన సాంఘిక కలహము సామ్రాజ్యములో నెన్నడు జరుగలేదని తలంపబడుచున్నది మార్చినెల ౨౬వ తేదివరకు ౧౫౦ మంది దుండగీండ్రు చనిపోయిరి ౫౦౦ మంది గాయపడిరి ఇప్పటికి పరిస్థితులు కొద్దిగ బాగు పడునవియును, త్వరగా శాంతి నెలకొల్పబడుననియు, తలంపబడుచున్నది

పండిత జవహరలాలు నెహూరుగారు ఎమ్. ఆర్. పండిత్ రామకాంత మాలవ్యాగార్లు, శాంతినెలకొల్పుటకై కాన్పూరుకు పోయిరి.

స్థానిక వార్తలు

చుంగీపన్ను తొలగించుట

పరిశ్రమల అభివృద్ధికరముటకును, వ్యాపార సౌకర్యములను కలిగించుటకును, హైదరాబాదు సికిందరాబాదు పట్టణములకు దిగుమతియగు వస్తువులపై చుంగీపన్ను తొలగించుటకు మహాఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు ఫర్మాను జారీచేసిరి.

నవాబు హాషిం యార్జంగ్ బహాదురు

శాసన సభా కార్యదర్శులగు వీరి యుద్యోగకాల పరిమితి ౧౩౫౦ ఫసలీ అంతమువరకు హెచ్చింపబడినది

ఇంగ్లీషు తపాల

మార్చి ౩౦ తేది సోమవారమునుండి ఇంగ్లీషు తపాల ఇంపీరియల్ హెడ్ పోస్టు ఆఫీసునుండి ఉదయము [illegible] గంటలకే బట్వాడా చేయబడును.

హంతకుడు పట్టుబడుట

గత సంచికలో ప్రకటింపబడిన విచిత్ర హత్యను గూర్చి ఈ విధముగ తెలియవచ్చినది. గురువారమునాడు ముషీరాబాదు పోలీసువారు విచారణ సందర్భమున లచ్చిగాడను నతడు [illegible] కనుగొనిరి. [illegible] పోలీసువారు లచ్చిగాని [illegible] పరిశోధింపగా చీరయు, [illegible] దొరకెను. [illegible] పట్టుకొనిరి. అతడు నేరము నొప్పుకొనెననియు, హత్యకేసి [illegible] జూపెనియు తెలియుచున్నది. [illegible] కొన్ని నెలలనుండి [illegible] కొని [illegible] పోయి [illegible] వెంట [illegible] తెలియుచున్నది.

పాల సప్లయి

గురువారమునాడు సాయంత్రము [illegible] గంటలకు మహారాజా కృష్ణప్రసాదు బహాదురు [illegible] మాన్యకులు ప్రెసిడెంటుగానుండు జహీరాగ సభ జరిగెను. వైద్యశాఖ [illegible] వీరియుం స్మిథు గారు పాల సప్లయి గూర్చి యుపన్యసించిరి. వీరు ఇంగ్లండు, స్కాట్లండు, [illegible] దేశములందలి స్థితిగతులను, అనుభవములను దెల్పిరి. భారత దేశమునందు పాలు ఏవిధముగ సప్లయి చేయబడుచున్నవో వివరించిరి. జాతియొక్క శక్తి వ్యక్తుల దేహ పటుత్వముపై నాధారపడి యున్నదనియు, ఇట్టి దేహబలము కలుగుటకు పరిశుభ్రమైన క్షీరము అవసరమనియు, సూచించిరి. ఉపన్యాసకులు హైదరాబాదునందలి పరిస్థితులను ఇతర పట్టణముల వానితో పోల్చిచూపిరి. క్షీరము [illegible] విషయమున ఈ నగరము చాల వెనుకబడియున్నదని చెప్పిరి. ఇచట పశువులకు కడుపునిండ మేత వేయరనియు, [illegible] ఆరోగ్యము గూర్చి స్వల్పముగ శ్రద్ధ [illegible] [illegible] యు, వైద్యశాఖ జనసమ్మర్దము నుండి కొన్ని మైళ్ల దూరమున పరిశుభ్రమైన గాలియు, నీరును, లభించుచోట నుండవలయుననియు, బోధించిరి. [illegible] బెంగుళూరు, న్యూయార్కు [illegible] ఫారములయొక్క సినిమా ఫిల్ములు చూపబడెను, [illegible] అధ్యక్షులగు [illegible] గారు అధ్యక్షులకును, ఉపన్యాసకులకును కృతజ్ఞతా వందనము లర్పించిన పిమ్మట సభ ముగిసెను.

రైల్వే కార్మికుల అసంతృప్తి

మార్చి [illegible] తేదిన నిజాం రైల్వే కార్మికులు మధ్యాహ్నము [illegible] పిమ్మట పనిలో చేరుటకు నిరాకరించిరి. దానిపై కార్మికసంఘ నాయకులు తప్పింపబడిరి. కారణము విచారించగ సంవత్సరము క్రిందట తమ కష్టములగూర్చి సమర్పించుకొనిన మెమొరాండము గూర్చి నింతవరకు జవాబొసగనందున అసమ్మతి దెలుపుట కిట్లు చేయబడెనని తెలియవచ్చెను. కార్మిక సంఘోపాధ్యక్షులగు అబ్దుల్ హమీదు గారు రైల్వే బోర్డుతో జరిగిన సంప్రదింపు నన్ని జెప్పి వారిని పనిలో ప్రవేశించుట కై ప్రోత్సహించిరి. ఈవిషయమున, అధ్యక్షులగు వి. వి. [illegible] గారికి కూడ తెలుపబడెను.

సికింద్రాబాదులో దుకాణములు మూయుట

మార్చి [illegible] తేదిన భగత్సింగు ప్రభృతులు ఉరిదీయబడుటచే దుఃఖ సూచకముగ కొన్ని దుకాణములు మూయబడెనని తెలియుచున్నది.

పట్టప్రదాన సభ

ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభ ఏప్రిలు నెల [illegible] తేదిన [illegible] జరుగును.

మహబూబు కాలేజి

బుధవారమునాడు సాయంత్రము మహబూబు కాలేజి యొక్క పట్టప్రదానోత్సవము గౌరవ నియులగు [illegible] [illegible] అధ్యక్షతను జరిగెను. [illegible] పద్మారావు గారు [illegible] జదివిరి. [illegible] గారు పట్టములనొసగిరి. అనంతరము గ్రూపు ఫోటో [illegible].

ఆంధ్ర హిందూ ధార్మిక ప్రచారము

[illegible] ఆదివారము నుండి [illegible] హరికథలు పెట్టించి ప్రచారకశాఖవారు మద్యపాన మాంసాహార నిషేధముగూర్చి ప్రచారము చేయుచున్నారు. [illegible] కల్లుసారాయి త్రాగమని ప్రతిజ్ఞలు చేయుచున్నారు. ఇంతవరకు సీతారాంపేట, చందులాల్ [illegible] ఉస్మాన్ షాహి, గోలకొండ, గోషామహలు, అను స్థలములలో హరికథా కాలక్షేపములు జరిగినవి. [illegible] [illegible], [illegible] బజారు, నారాయణగూడెము, [illegible] మొదలగు స్థలములలో హరికథలు జరుగును. అనేకులు [illegible] పొందుచున్నారు.

సికింద్రాబాదులో గళల సెక్షను ప్రయోగము

సంస్థానములు; ఫెడరల్ విధానము

అయ్యదేవర కాళేశ్వరరావుగారి అభిప్రాయము

ఆంధ్రనాయకులు దేశభక్త కొండా వెంకటప్పయ్య అయ్యదేవర కాళేశ్వరరావు మున్నగువారలు ఈ నెల ౨౧ తేదిన కరాచీ కాంగ్రెసుకు వెడలుచు పెరంబలూరు స్టేషనులో నాయకులకు స్వాగతమిచ్చిన సందర్భమున హైదరాబాదు న్యూసు సర్వీస్ ప్రత్యేక ప్రతినిధికిని శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావుగారికిని దేశీయసంస్థానముల గూర్చి దిగువవిధముగ సంభాషణ జరిగెను.

ప్ర — రాబోవు ప్రభుత్వవిధానమునందు దేశీయ సంస్థానములను తప్పించినయెడల ఎట్టి స్థానముండును.

ఉ — బ్రిటీషు హిందూదేశమందలి రాష్ట్రములవలెనే దేశీయసంస్థానములు వుండవలెను. మరియు వీరిద్దరికిని గల విరుద్ధసమస్యలను పరిష్కరించు ఫెడరల్ ప్రభుత్వమందు దేశీయ సంస్థాన ప్రజా ప్రతినిధులుండవలయును.

ప్ర — దేశీయ సంస్థానములపట్ల కాంగ్రెసువారి దృష్టి ఏవిధముగా నున్నది.

ఉ — దేశీయసంస్థాన ప్రజల స్వాతంత్ర్యము వారిహక్కులను రక్షించుటకు కాంగ్రెసు వారలాయిన ధర్మవిధిగా ప్రయత్నించవలయును. ఫెడరల్ విధానమందలి ఉన్నత సభలందు ప్రజా ప్రాతినిధ్యముండవలయును. మరియు ఉన్నత సభయందు సంస్థానాధీశుల ప్రతినిధులుండవచ్చును.

ప్ర — తాము సంస్థానీకులకు ఏదైనను సలహానివ్వగలరా? దేశీయ సంస్థానములు ఏమి చేయవలెను?

ఉ — వీరు మహాత్మగాంధిగారిని అనుసరించవలెను. ఇండియాలో వారు రాజ్యాంగ ప్రభుత్వవిధానము తప్పకవలెనని వీరలు సత్యాగ్రహమును మొదలిడవలయును.

ప్ర — దేశీయ సంస్థాన ప్రజలకు కాంగ్రెసు ఎట్లు ఎట్టి సహాయము చేయగలదు?

ఉ — కాంగ్రెసు సార్వభౌమ తాము ఫెడరల్ గవర్నమెంటు యందు అంతర్భుక్తమైయుండగ సంస్థాన ప్రజల హక్కులకై ప్రయత్నించుదురు. బ్రిటీషు హిందూదేశమందలి కాంగ్రెసువాదులును వీరలకు సహాయము చేయుదురు.

ప్ర — కరాచి కాంగ్రెసు దేశీయ సంస్థానముల గూర్చి ఏదైన కర్తవ్యముందునా?

ఉ — సంస్థాన ప్రజలవిషయమున కరాచీ కాంగ్రెసు ఏదైన తీర్మానము నిర్ణయించియే తీరును.

ప్ర — హైదరాబాదు కాంగ్రెసు కమిటీవారు శాంతియుతమైన పికెటింగు, విదేశవస్త్ర దుకాణముల వద్దను మద్యదుకాణముల యొద్దను చేయుట మంచిదా?

ఉ — అవసరమైనచో ప్రభుత్వమువారి యోగ్యము గ్రహించి ఒకవేళ మీరిక్కడ పికెటింగు సాగించవచ్చును.

(ఎచ్. ఎన్. ఎస్.)

గళల సెక్షను ప్రయోగము

సికింద్రాబాదు జిల్లా మెజిస్ట్రేటుగారు నిన్న క్రిమినల్ ప్రొసీజరు కోడు గళల సెక్షను ననుసరించి నిజాం రాష్ట్రమునందలి బ్రిటీషు పరిపాలనా భాగములో హైదరాబాదు కల్లు సారాయి విక్రయించు దుకాణముల వద్ద పికెటింగు జరుగుట వలన ఘర్షణ జనసామాన్యము చేరరాదనియు, దీని వలన శాంతి భంగము కలుగుట కవకాశము కలదనియు, ఉత్తరువు గావించిరి. ఈ యుత్తరువు మార్చినెల ౨౩ వ తేదివరకు రెండుకాలపు నెలలలో అమలునందుండును. ఈ యుత్తరువు కనిపెట్టినవారిపై ఇండియాను పీనల్ కోడు ప్రకారము అభియోగము తేబడును.

ఆంధ్రోన్నత పాఠశాల

వాగ్దానము

శ్రీయుత హరిశ్చంద్రా రెడ్డిగారు రు ౧౦౦

సంవత్సరాది వాగ్దానములు

సంవత్సరాది (౧౯—౩—౩౧ వ) నాడు పలువురు దేశాభిమానులగు ఆంధ్రసోదరులు ఈ దేశకార్యమునకై నగరములోని పలు ప్రాంతములనుండి చందాద్రవ్యము వసూలుచేసిరి. ఈ విధముగా ద్రవ్యము యొక్క మొత్తము హెచ్చవాయులు ౨౫—౧౩—౬ కలిపినల ౧౮—౮—౦ ఈ ద్రవ్యమును వసూలుచేయుట యందు శ్రమపడినవారిలో ఎక్కువమంది రెడ్డి బోర్డింగు విద్యార్థులుకొందరు ఇతరాంధ్ర సోదరులును కలరు. వీరందరికి నే వందనం సమర్పించుచున్నాము.

అనాడే కొందరి ప్రోత్సాహమువలన ఈ క్రింది భూరివిరాళములు వాగ్దానములో లభించినవి.

		రు
శ్రీయుత	కొండా వెంకట రంగారెడ్డిగారు	౫౦౦
,,	దామోదరరెడ్డిబాలకృష్ణగారు	౧౫౦
,,	కైలాబత్తులరెడ్డిగారు	౨౦౦
	మందుముల రామచంద్రరావుగారు	౧౦౦
,,	కొండా వేంకట నారాయణరెడ్డిగారు	౫౦
	మొత్తము	రు ౧౦౦౦

ఉదారాశయులగు యీయాంధ్ర సోదరులకు కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నాము.

వసూళ్ల వివరము

ఒక గుప్తదానము ఆంధ్ర స్త్రీల ఉన్నత విద్యకొరకు	౫౬—౦—౦
గోలకొండ ఆహ్వానసంఘము వారు	౧౧౪—౦—౪
ఆంధ్రపత్రికకు సహాయము	
సంవత్సరాది ఒకి (చిల్లర)	౨౫—౧౩—౬
కిట్టారు / ఆణాలు	౦—౧౦—౧౦
మొత్తము	రు ౧౯౭—౧౧—౦

పై మొత్తములు కృతజ్ఞతలతో అంగీకరించితిమి.

సురవరము ప్రతాపరెడ్డి,
మాడపాటి హనుమంతరావు
కార్యదర్శులు

స్వదేశీ మహిమ

విదేశపు దిగుమతులు క్షీణించెను

మిల్లు యజమానుల సంఘపు సాంవత్సరిక సభాసభ మునకు అధ్యక్షత వహించిన సేఠ్ శ్రీ మోడీగారిట్లువక్కాణించిరి. స్వదేశీ ఉద్యమమువల్ల మిల్లు పరిశ్రమకు గొప్ప అభివృద్ధి కలిగినది. ౧౯౨౯ సంవత్సరము ఏప్రిలు మొదలు డిసెంబరు నెలవరకు అనగా ౯ నెలలలో విదేశములనుండి ౧౨౩౪౧౦ లక్షల గజముల గడ్డ దిగుమతియయ్యెను. ౧౯౩౦ సంవత్సరము ౯ నెలలలో ౭౧౩౦ లక్షల గజముల గుడ్డ మాత్రమే దిగుమతి యయ్యెను. లాంకషైరునుండి వచ్చు సరకుపై కొంతే తక్కువ వన్ను విధింపబడుచున్నను ఇతర దేశముల దిగుమతికన్న లంకాషైరు దిగుమతులే ఎక్కువగ క్షీణించినవని లెక్కలవల్ల తెలియుచున్నది. ౧౯౩౦ సంవత్సరము డిసెంబరు నెలాఖరుకు పరిస్థితి ఈవిధమున నుండెను. ౧౯౩౧ సంవత్సరపు ఫిబ్రవరి లెక్కలు మొన్ననే ప్రకటింపబడినవి. ౧౯౩౧ సం ఫిబ్రవరినెల బట్టల దిగుమతికన్న ౧౯౩౦ సం॥ ఫిబ్రవరినెల దిగుమతులు ౫౧౦ లక్షల గజములు తక్కువగ నుండెను.

గడచిన సంవత్సరము ౬౪౧౫ మోటారుబండ్లు దిగుమతియయ్యెను. ఈ సంవత్సరము ౮౩౭౫ మోటారుబండ్లు దిగుమతియయ్యెను. కాని బ్రిటీషు మోటారుబండ్లు దిగుమతి ౧౧౬౪ నుండి ౧౧౩౮ కి తగ్గెను.

వివిధవార్తలు

నరేంద్రమండలి అధ్యక్షులు

భూపాలు నవాబుగారు నరేంద్రమండలికి చాన్సెలరుగ ఎన్నుకొనబడిరి.

దేవరుగారు

౧౯౩౧ సంవత్సరము జనవరి ౧౦ వ తేదీన జె. యస్. దేవరుగారు ప్రపంచమంతయు సైకిలుపై పర్యటన మొనర్చవలయునని బొంబాయినుండి బయలుదేరిరి. దారిలో ఆస్ట్రియానుండి బయలుదేరి ప్రపంచ పర్యటన మొనర్చుచున్న గన్నవరంజరా గారిని కలుసుకొనిరి. ఈ విధమున వీరు ౫౨ దేశములను చూచి మొత్తము మీద ౬౫ వేల మైళ్లు సైకిలు మీద ప్రయాణమై మార్చి ౨౧ తేదిన తిరిగి బొంబాయికి వచ్చి చేరిరి. ప్రపంచమునందలి అన్ని నగరములను వీరు చూచివచ్చిరి. ౧౨ మంది రాజులను ౧౮ మంది రిపబ్లికను ప్రభుత్వముల అధ్యక్షులను సందర్శించిరి. కొన్ని నెలలు వీరు కోతిమాంసము తినియుండిరి. ఆఫ్రికాలో కొన్ని నెలలు గబ్బిళ్ళముల వాతనుండి చావు తప్పించుకొని తిరుగుచుండిరి. సర్పములనుండి తప్పించుకొనిన వివరములు ఆశ్చర్యము కలుగజేయక మానవు. ఆఫ్రికాలో మనుష్యులను చంపువారి చేతిలో బడి చావుతప్పి బయటబడిరి. షహారా అడవులు దాటుటకు ౫ నెలలు పట్టెను.

బొంబాయిలో బాలభటులు వీరికి గొప్ప స్వాగత మొసగిరి. బొంబాయి షెరీపుగారు ఒక సభకు అధ్యక్షత వహించి వీరికి స్వాగత మొసగిరి.

స్వరాజ్య కళాశాల

శాసనోల్లంఘ నోద్యమము ప్రారంభము కాగానే, గాంధీగారి గుజరాతు విద్యాపీఠము మూసివేయబడెను. అధ్యాపకులు విద్యార్థులు ఉద్యమములో చేరి జైళ్ళకుపోయిరి మరల యిపుడు విద్యాపీఠము తెరువబడునని తెలియుచున్నది. ఈ తూరి తెరిగెదు స్వరాజ్య కళాశాల యను నామముతో నడచును. ఇచట నేర్పబడు విద్య ప్రత్యేకముగ సత్యాగ్రహ సమరమునకును, భావి నిర్మాణ కార్యక్రమమునకును జోడుగా పనికి వచ్చును. ౧౬ యేండ్లకు పైబడినవారై వ్యవహార జ్ఞానముకలిగి శ్రేయారాశికి పైన వచ్చినవారు సరిగా వార్తా పత్రికలను చదువువారు చేర్చుకొనబడుదురు. జీతమేమియు చెల్లింప నవసరము లేదు. రాజకీయములు (వివిధ రాజ్యాంగములుకూడ యిందు లోచేరును) భారతీయ ఆర్థికపరిస్థితులు (ఇందులో గ్రామ పరిస్థితులు కూడ చేరును) హిందూ దేశములోని మతములు, ఆధునిక సారస్వతము, సత్యాగ్రహచరిత్రము, ప్రపంచ విప్లవ చరిత్రము, గణితము, సంగీతము, వ్యాయామము, ఏకుట, నడకుట, వడ్రంగిపని, శుద్ధజీవనము, అను విషయములు ఇందు నేర్పబడును.

ముందుజరుగు కాంగ్రెసు

ముందు జరుగనున్న కాంగ్రెసు మహాసభను షోలాపూరులో జరుపవలెను అని కరాచీ కాంగ్రెసు మహాసభను కోరవలెనను తీర్మానము మహారాష్ట్ర రాష్ట్రీయ కాంగ్రెసు మహాసభలో యేకగ్రీవముగా ఆమోదింపబడెను.

బర్మావిభజనము

జనరల్ కౌన్సిల్ ఆఫ్ బర్మీస్ అసోసియేషన్సు అధ్యక్షులగు యు, చిట్ హ్లాయింగుగారును, బర్మీస్ హోంరూల్ పార్టీ అధ్యక్షులగు యు. పుగారును గాంధిమహాత్మునికొక విజ్ఞప్తి నంపిరి. ఇండియాలో జరుగబోవు రౌండ్ టేబిల్ సభలో బర్మాప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులకు స్థానముండవలెనని వారు అందు వ్రాసిరి. లండను సభలో బర్మావారి ప్రాతినిధ్యము ఒక పక్షమువారి యభిప్రాయమునే సూచించెననియు, బర్మాను భారత దేశమునుండి విడదీయవలెనను వారు మాత్రమే లండనుకు పోయిరనియుగూడ వారువ్రాసిరి.

ఇంతేకాక ఫెడరల్ విధాన మేర్పడినచో బర్మాదేశమునకు ఇండియాతో నెట్టిసంబంధ ముండవచ్చునను సంగతి నిదివరకు ఒక్కరైయు ఆలోచించి యుండలేదు. విభజనము ను కోరినవారే కొందరిప్పుడు ఫెడరల్ విధానముక్రింద భారతదేశములో నుండుటనుగూర్చి పునరాలోచించుటకు సిద్ధముగా నున్నారు. బర్మా ప్రజాసామాన్యములో నూటికి ౯౯ మంది విభజనమునకు ప్రతికూలురే. ఇట్టిస్థితిలో బర్మాలోని అన్ని పక్షములవారికిని రౌండుటేబిల్ సభలో ప్రాతినిధ్యముండుట యవసరము. అందుచే కాంగ్రెసువారీ సందర్భమున మాకు సహాయము చేయవలెనని కోరుచున్నాము.” అని యందు గలదు.

ఉప్పు వరకు: ప్రభుత్వ యుత్తరువు

దండూకా తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు అమృతలాల్ సేట్ గారు ఢిల్లీలోనున్న గాంధిమహాత్మున కీక్రింది తంతినంపిరి:—

“సముద్రతీరమునుండి ౧౦ మైలుదూరములో నున్న గ్రామములకీపన్ను లేకుండ ఉప్పుచేసికొను అధికారమిచ్చుచు ప్రభుత్వమువారు నేడు ఉత్తరువులు దయచేసినారు. ఒడంబడిక షరతుల ప్రకారము ౬౦ గ్రామములకైన ఉప్పుపన్ను లాభము చెందవలసియుండగా, యీ సంకుచితపు టుత్తరువు వలన ఐదు గ్రామములకు పైన లభింపవచ్చులేదు. ఈ క్రొత్త పరిస్థితిలో ఒడంబడిక నియమములు వృధయగుచున్నవి. గ్రామములలోని వలంటీర్లు చాల కలవర పడుచున్నారు. ఉద్యమమున కుత్సహించుచున్నారు. మీ ఆజ్ఞయేమి!

సంస్థానములలో స్వపరిపాలనము

వెనుక మైసూరు దివానుగ నుండిన సర్. ఆల్బియను బెనర్జీగారు లండను నగరములో నుపన్యసించుచు సంస్థానములలో స్వపరిపాలన మేర్పడినగాని నిజమైన ఫెడరేషను యేర్పడజాలదనియు, కనుక యిపుడు సంస్థానములలోనున్న పరిపాలనా విధానమున మార్పు కలుగవలెననియు, నుడివిరి.

నూతన చర్ఖా నిర్మాణము

అఖిలభారత చరఖాసంఘమువారు కొంతకాలము క్రిందట గాంధిగారి అనుమతితో నూతన చరఖానిర్మాణమునకు లక్షరూప్యముల బహుమాన మిచ్చెదమని ప్రకటించియుండిరి. ఇపుడు ౨౦ రకముల రాట్నములు చేరినవి. వీటిని పరీక్షింపవలసినవారు సేట్ అంబాలాలు శనాభాయి. సేట్ నరంచోతులాలు అమృతలాలు, లక్ష్మిదాసు పురుషోత్తమదాసు, ఆయూభాయి మాల్వాని మెహరూగాన్లు పరిశీలన గావించుచున్నారు. గాంధిగారు విధించిన నియమములకు తృప్తికరమైన రాట్నము ఒక్కటిగూడ రాలేదని తెలియుచున్నది. ఇంకను రాట్నములలో మార్పులు చేయుటకు వ్యవధి యొసగబడునని విశ్వసించుచున్నారు

సత్యాగ్రహ ఖైదీలు

మార్చి ౫వ తేదీ జైలులో శిక్ష అనుభవించుచున్న విచారణ జరుగుచుండియున్న సత్యాగ్రహులు ౧౮,౦౦౦ మందిలోను ఒడంబడిక అనంతరము సుమారు ౧౬,౦౦౦ మంది విడుదలయిరి. ఇంకను ౨,౦౦౦ మంది శాసనోల్లంఘన నోద్యమమున శిక్షితులైనవారు జైలులో నేయున్నారు.

గాంధీగారికి నల్లజండాల స్వాగతము

గాంధీమహాత్ముడు కరాచీ కాంగ్రెసు శిబిరమునకు ౧౦ మైళ్ల దూరమునున్న మాలేరుస్టేషనులో దిగి మోటారునెక్కి కాంగ్రెసు శిబిరమునకు బయలుదేరిరి. స్టేషనునందు ఎఱ్ఱని అంగీలువేసుకొన్న నవాజు నల్లజెండాలను పట్టుకొనియుండిరి వీరు “నాయకులార! వెనుకకు పొండు,” “ఒడంబడికను పారవేయుడు.” అని కేకలు వేయుచు గాంధీగారికి స్వాగత మొసగిరి ఈయూరవి వస్త్రములవారిని గాంధి వల్లభాయి పటేలు, పండిత జవాహరలాలు నెహ్రూ మున్నగువారి వెంట నడచుచు తమ అసమ్మతిని ప్రకటించిరి. ఇంతేకాక, “భగత్సింగు జంపిన హంతకుడు మాకు కావలయును.” అని కేకలిడిరి.

ఈ ఆవేశపూరితులైనవారి అసమ్మతి ప్రకటన అటుండ కాంగ్రెసు శిబిరము మార్గమున గాంధీ మహాత్మునికి ప్రజలు యుత్సాహముతో స్వాగత మొసగిరి.

వివాహమను విషాద నాటకము

(ఆర్. నారాయణ రెడ్డిగారు)

వివాహము మానవుని జీవితమునందు, పవిత్రమైనట్టియు భాద్యతాయుతమైనట్టియు నొక నూతన దశ ప్రారంభోత్సవము. అట్టి దశ వివాహితులు సంతోష పూర్వకముగనో శోక స్వభావ పూరితముగనో గడుపునది వివాహము పైననే ఆధారపడియున్నదను విషయము జగద్విదితము. పవిత్రమైనట్టి యీ వివాహ మిప్పుడు మనచే నెంత అపవిత్రముగను, అనాగరికముగను జేయబడినదో, యీ చిన్న వ్యాసమునందు [illegible] పొసంగించెదను.

బాల్య వివాహములు

ఇప్పుడు వివాహములందు జేయబడుచున్న మొదటి తప్పు చిన్నతనమునందే వివాహము జేయుట. హైదరాబాదు రాష్ట్రమునందు శారదా చట్టమెన్నడు ప్రవేశపెట్టబడునో యని, విద్యావంతులందరును, అత్యంత కుతూహలముతో ఆ శుభదినమును నిరీక్షించుచున్నారు. శభగ్యము వారెవ్వరి ఆశేషయు పాటించక యీ పటుమును తొందరగా [illegible] పెట్టదగును.

వ్యయము

వివాహ సమయమునందు అవసరముగాని అమితవ్యయము జేసెదరో [illegible] ధనవంతులైనవారు [illegible] అ[illegible] ధనము వెచ్చించెదరు [illegible]

[illegible]

వరదక్షిణలు

వరదక్షిణలొసగకొను దురాచారము ధనవంతులగు కుటుంబములయందును, మధ్యమ తరగతుల యందును, విద్యావ్యాప్తి [illegible] వివాహ సమయములయందు [illegible] దిగజారి [illegible] వరదక్షిణ పద్ధతి, అత్యాధునిక రూపమును దాల్చియున్నది.

[illegible] ఈ దురాచారము [illegible] సంఘమున కెంతయో హాని కలుగగలదని ప్రొచ్చరించుచున్నాను. దీనిని నిర్మూలించు కొన్ని మార్గములను సూచించెదను:—

౧ వరదక్షిణలిచ్చి పుచ్చుకొను నాచారము కలవారందరు ఆ పద్ధతిని మానుకొని యితరులకు బోధించవలయును.

౨ యువతీ యువకులు వివాహ బాధ్యతను దెలుసుకొను వరకును బ్రహ్మచారులై యుండి, వరదక్షిణ లేకనే వివాహము జేయవలెనని తలిదండ్రులను ప్రార్థింపవలయును. వారు వినకపోతే అట్టి వివాహములను నిరాకరింపవలయును.

౩ బాల్యమునందే వరదక్షిణ తీసికొని వివాహము జేసికొన్నవారు [illegible] వరదక్షిణ తిరిగి ఇచ్చివేయవలయును.

మద్యపానము

మద్యపాన దయ్యము, వివాహములయందును గూడ తన ప్రతాపమును గనబరచుచునే యున్నది. హైదరాబాదు రాష్ట్రపు గ్రామములయందు వివాహములలో మద్యపానమునకు ప్రాముఖ్యత నొసగబడుచున్నది. భోజన పదార్థములు లేకుండినను సరె, మద్యము వారికి లభించనిచో బంధువులు సమ్మతించరు. వివాహములందు జరుగు కలహములన్నిటికిని మద్యపానమే కారణమని చెప్పవచ్చును. ఈ కలహములు కొన్ని సమయములయందు దుర్ఘాంత ఉగ్రరూపముదాల్చి, వివాహముయొక్క సదుద్దేశమునే మరపించుచున్నవి. గావున, వివాహములందు సంపూర్ణముగ మద్యపాన నిషేధము జరుగవలయుననియే నా అభిప్రాయము.

వారకాంతలు

ఈ విష కీటకములచే, వివాహములను మనము విషపూరితముగా జేయుచున్నాము. వారకాంతలు లేనిది వివాహము సంపూర్తియగా నుండదని కొందరు పెద్దలు జెప్పుదురు. వారు నవ్వులిచ్చినది వారి సంగీతమునే [illegible] బడి, జేవెం[illegible] ధనమంతయు [illegible] బంగారమువంటి శరీరముపై [illegible] భార్యను గూడ [illegible] జీవితములను వ్యసన పూరితముగా జేసికొనిన యువకుల [illegible] వారిని [illegible] వివాహములందు [illegible] పశ్చాత్తాపము నొందించి [illegible] వివాహముల [illegible] పి[illegible] ప్రార్థన.

వివాహముయొక్క సదుద్దేశము సంపూర్ణముగా నెరవేరవలయునని దలచిన పై సదుపాయములు [illegible] దురాచారములను తొలగించుట శ్రేయస్కరము. సంఘాభివృద్ధినిగోరు ప్రతివ్యక్తి ఈ విషయములను దృష్టియందుంచుకొని వివాహ విధానమును గావించుట శ్రేయస్కరము.

హైదరాబాదు వాణిజ్య సంఘనివేదిక

౧౯౩౧ మార్చి ౧౬ వ తేది

మారకము: బ్యాంకురేటు

౧౯౩౧ జూలై నెల ౧౫ వ తేదినుండి బ్యాంకురేటు ప్రతిశత ౩ కి తెచ్చినది. గత సంవత్సర మిదేకాలమున ప్రతిశత ౩ ఉండెను.

[illegible] మార్కెట్ రేటు [illegible] ఉండెను. గత సంవత్సరమిదేకాలమున [illegible] ఉండెను.

[illegible] మారకమురేటు మార్చి ౧ తేదిన [illegible] ఉండెను. గత సంవత్సర మిదేకాలమున [illegible] ఉండెను.

బంగారము: వెండి

ఇంగ్లీషు బారుగోల్డు	తు ౧ తోలి	[illegible]
వెండి	,, తోలి	[illegible]
గవర్నమెంటు బ్యాంకు ముద్రగల బంగారు తునకలు ౧౦ తులములవి	కల్దారు	[illegible]
డిటో అయిదు తులములవి	కల్దారు	[illegible]

వస్త్రములు: నూలు

[illegible] ధోవతులు	[illegible]
,, చీర్లు	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible] ,,	[illegible]

వివిధవస్తువులు

తెల్లజొన్నలు [illegible]

బియ్యము పలావు		[illegible]
పెసలు	,,	[illegible]
శనగలు	,,	[illegible]
గోధుమలు	,,	[illegible]
ఆముదము మణుగు		[illegible]
మట్టినూనె డబ్బాకు		[illegible]
మే[illegible] ,,		[illegible]

అచ్చంపేట వాస్తవ్యుల మొఱ

అధికారులు దౌరావెడలినపుడు గ్రామ

వాసులకు కలుగుచున్న కష్టములను

తొలగించుటకై కోరుట

మాలు పోలీసు శాఖల మంత్రులు

శ్రద్ధవహించెదరా

అమరాబాదు తాలూకా అచ్చంపేట వాస్తవ్యులు నిజాంరాష్ట్రాంధ్రజన కేంద్ర సంఘ కార్యదర్శులకు తమ ఇబ్బందులగూర్చి ఇట్లు వ్రాయుచున్నారు —

మహా ఘనత వహించిన శ్రీ నిజాం ప్రభువుగారు తమ ప్రజల మొరాలకించి వెట్టి చాకిరిని నిర్మూలించుటకుగాను ఫర్మానా జారీచేసిరి అధికారులు దౌరా వెడలినపుడు పని వారలచే పనిచేయించుకొనిన యెడల వారికి తగిన కూలి నొసగవలయుననియు, దీని కతిక్రమించిన వారిపై తగుచర్య పుచ్చుకొన బడుననియు, శాసించిరి కాని ఎందఱకోలది వేతనములు పొందుచున్నట్టి అధికారులు గ్రామములకు దౌరా వచ్చినపుడు డేరాలు వేయుట, పాయఖానాలు శుభ్రపరచుట వంటకు సామగ్రిలు సిద్ధపరచుట, మున్నగు అన్ని పనులు చాకలి, మంగలి, కుమ్మరి, అగిశాంసువులు మొదలగు వారిచే చేయించుకొని ఒక పైసయైనను నొసగరు మీదు మిక్కిలి దుర్భాషలాడి అనేక శ్రమలు కల్పించెదరు. వర్తకులను తమ డేరాల వద్దకి క్రొదుకొనములను తెమ్మని బాధించెదరు. అట్లు చేయని వారికు లేని పోని చిక్కులు తెచ్చి పెట్టుదురు ఇచటికి ౧౨ మైళ్ల మీద నున్నమారు అను గ్రామమునకు వేటనిమిత్తము హైదరాబాదునుండి ఉన్నతాధికారులు వచ్చెదరు అస్థలములలో దుకాణములు పెట్టుటకై వర్తకులు రావలయునని తహసీలు సేరిదారులు, చప్రాసీలు వచ్చి నిర్బంధించెదరు, రాని వారికు గ్రామ రక్షకుల నుండి రు ౩౦ లేక రు ౪౦ జుమానాచేసికొని యేదో యొక గ్రామము వర్తకుని దుకాణము ఆ ధి కా రు లు దిగిన స్థలమున యేర్పాటు చేయించెదరు, కిరాయకు ఎడ్లు బండ్లను, అధికారుల సామానులు గొంపోవుటకు వెట్టికి పట్టుకొని పోయెదరు, మా యొక్క కష్టనిష్ఠురములు విని మమ్ము రక్షించవలసిన ప్రయున్నతోద్యోగుల వలననే ఈరీతి జరుగుచుండెడి ఇక మా గతియేమి? పకేలు పట్వారీలును, ప్రజలను రక్షించవలసిన పోలీసువారును వెట్టి బాధలు చెప్ప వలవిగావు ఎవరితోనైన మా శ్రమలను గూర్చి మొర వెల్లబుచ్చుటకు వీలులేకున్నది, ఈ ప్రాంతము కొంత ప్రదేశమగుటచేతను, సరిహద్దు ప్రాంత మగుటచేతను ఉన్నతాధికారులు చాలవారు వచ్చినవారు మా యిక్కట్టుల తెలుపుకొనుటకు కవకాశ మియ్యరు తాలూకాధికారులే లేనిపోని సమాధానములు చెప్పి వారిని విముఖులుగ నొనర్తురు కనుక తాము మాయందు కరుణించి మా యీ బాధలనుండి విముక్తి కలిగించుటకై మిమ్ము ప్రార్థించుచున్నాము

కంటిలోని పొర

శస్త్ర చికిత్సతో నవసరము లేదు. పూచీ ఇవ్వబడును. ఎట్టి అపాయము లేకుండ నమ్మకమైనట్టియు, సత్వరమైనట్టియు చికిత్స బాధను పోగొట్టికొని శస్త్రముతో నవసరములేకుండ దృష్టిని తిరిగి సంపాదించుకొనుము. పూర్తి వివరములకు ఇంగ్లీషు భాషలో వ్రాసి తెలిసికొనవచ్చును.

డాక్టరు శర్మా
ఒలియఘంగ (ఫరీద్పూర్)
బెంగాల్

ఆర్యసమాజము హైద్రాబాదు

32 వ వార్షికోత్సవము

౧౯౩౧ ఏప్రిల్ నెల ౨, ౩, ౪, ౫, తేదులు గురువారమునుండి ఆదివారమువరకు శేవిదీనుబాగు (ఆర్యవాటిక) నందు దిగువ నుదహరింపబడిన కార్యక్రమము ప్రకారము ఉత్సవము జరుపబడును ఇందు సర్వదేశిక సభా ప్రధానులగు పూజ్యపాద శ్రీ నారయణస్వామిజీ, సుల్తానుల్ మహాజరు నివాసులును, ఢిల్లి నివాసులును, నగు పండిత రామచంద్రజీ, నథూసింగ్జీ మున్నగు వారల మహోపన్యాసములును, భజనయు, జరుగును కనుక తాముల్లరు తమ మిత్రబృందములతో విచ్చేయ ప్రార్థితులు

కార్యక్రమము

(౧) నాలుగు రోజు లుదయము 8-30 గంటల నుండి ౧౦ గంటలవరకు భజన, హోమము, శ్రవణము, జరుగును

(౨) ప్రతిదినము మధ్యాహ్నము ౨ గంటలనుండి ౪ గంటలవరకు శంకా సమాధానము జరుగును అన్ని మతములవారు పంటపమునకు విచ్చేసి తమకుగల సందేహములకు సమాధానము పొందగవచ్చును

(౩) ప్రతిదినము రాత్రి మైదు గంటలనుండి ౯ గంటలవరకు భజన, ఉపన్యాసములు జరుగును

(౪) మార్చి ౨౮ వ తేది శనివారమునుండి మార్చి ౩౧ వ తేది మంగళవారమువరకు సాయంత్రము 8 గంటల నుండి ౯ గంటలవరకు శ్రీ నారాయణస్వామీ జీగారు ప్రభు భక్తి మున్నగు విషయములగూర్చి ఉపనిషత్తుల కథలు వినిపించెదరు

స్త్రీలకు ప్రత్యేక స్థలము అవసరమైనచో ఈ కార్యక్రమములో మార్పు చేయబడును

ఇట్లు
శంకర్ లాల్
కార్యదర్శి

కావలెను

ఈ క్రింది ప్రాంతములనుండి గోలకొండ పత్రికకు వార్తలువ్రాయు విలేఖరులు కావలయును.

౧. వనపర్తి సంస్థానము
౨. గద్వాల ,,
౩. ఆత్మకూరు ,,
౪. గోపాలపేట ,,
౫. రాయచూరు (టవుస్)
౬. నిజామాబాదు ,,
౭ మహబూబునగరము,,

ఆయా ప్రాంతములవారు విలేఖరులుగా నుండగోరిన మాకు తెలుప ప్రార్థితులు.

సంపాదకుడు
గోలకొండ పత్రిక
హైదరాబాదు

ఉచితము

నిజాంరాష్ట్ర గ్రంథాలయములకు మాత్రమే!

"కీ॥ శే॥ పింగిలి జనార్ధనరెడ్డిగారి జీవితము: రచనలు" అను తెనుగుగ్రంథము. నిజాంరాష్ట్రమందలి గ్రంథాలయముల కన్నిటికిని ఉచితముగా నిచ్చుటకై శ్రీయుత పింగిలి వేంకట రామారెడ్డి దేశముఖుగారు అనుజ్ఞ నిచ్చియున్నారు. కావలసినవారు వెంటనే మా గోలకొండ పత్రికాలయమునకు వ్రాసి తెప్పించుకొనగలరు.

ఇట్లు

మేనేజర్

గోలకొండపత్రిక

REG No N 45 Reg M No. 2185

గోలకొండపత్రిక
(తూర్పు బజారు హైదరాబాదు దక్కను)

సంవత్సరము చందా

రు. ౭–౦–౦

అర్థ ,, ౩–౮–౦

విడి పత్రిక ౦–౧–౪